నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023 | VIKARABAD | పేజీలు PAGES : 12


# నేడు రామన్న రాక

వికారాబాద్ మున్సిపాలిటీలో రూ.173 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

గిరిజన భవన్, సఖీ సెంటర్ తదితరవాటికి ప్రారంభోత్సవాలు

8



రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ నేడు జిల్లాకు రానున్నారు. వికారాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు సబితారెడ్డి, మహేందర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొననున్నారు. మున్సిపాలిటీలో రూ.173.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన భవన్, సఖీ సెంటర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, నైట్ షెల్టర్లు, వీధి వ్యాపారులకు ఏర్పాటు చేసిన షెడ్స్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం బ్లాక్ గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించనున్నారు. అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

-వికారాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ)

# ఇక్కడ ఇంటింటికీ నీళ్లు..

# పక్క రాష్ట్రాల్లో కన్నీళ్లు

సెంటర్ స్ప్రెడ్‌లో..



సభకు హాజరైన జనం

ఇక్కడుస్తున్న హామీలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలవుతలేవెందుకు..

మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించి అభివృద్ధిని ప్రోత్సహించాలి

ఆరోగ్య శాఖామాత్యులు హరీశ్‌రావు

కోస్గిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మహిళా సంఘానికి చెక్కు అందజేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

తెలంగాణలో ఇంటింటికీ నీళ్లు అందుతుంటే పక్క రాష్ట్రాల్లో ప్రజలకు కన్నీళ్లే మిగిలాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం కోస్గి మున్సిపాలిటీలో రూ. 5.50కోట్లతో నిర్మించిన 50పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని మంత్రి మహేందర్‌రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు చేసిందేమీలేదన్నారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నదన్నారు. అత్యధిక నిధులతో ప్రగతి పనులు చేపట్టడంతో నియోజకవర్గ రూపురేఖలే మారిపోయాయన్నారు. వ్యవసాయానికి 3గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందని రేవంత్‌రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా..? 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇస్తున్న ఎన్నికల హామీలు .. ఆ పార్టీ పాలిత ప్రాంతాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అక్కడ అమలు చేయని పథకాలను ఇక్కడ అమలు చేస్తామంటే నమ్మడం ఎలా అన్నారు. అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. -కొడంగల్, అక్టోబర్ 4

# ప్రతి ఇంటికీ సంక్షేమం

దసరా కానుకగా ఏటా బతుకమ్మ చీరలు అందిస్తున్న ప్రభుత్వం

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నాం

సమాచార పౌర సంబంధాలు, గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

రాష్ట్రంలో 18 వేల పంచాయతీలకు రూ.100 కోట్లతో క్రీడా పరికరాల పంపిణీ

7లో..



మహిళలకు చీరలు అందజేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

8 | మహిళా ఓటర్లే అధికం | జిల్లాలో మొత్తం ఓటర్లు 9,34,523 మంది


